
ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
శనివారం 24, జూన్, 2023 8 పేజీలు

## విద్యారంగంలో అభివృద్ధి దిశగా చర్యలు



కంప్యూటర్ విద్యపై అవగాహన కల్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ 2లో..

# రాష్ట్రంలో మొదలైన ఎన్నికల సందడి






- వ్యూహ ప్రతి వ్యూహాలతో వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయాలు
- ఓటర్ నాడి పట్టేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న రాజకీయ పార్టీలు
- సొంత పార్టీలలోనే వ్యతిరేఖ పవనాలు, మారబోతున్న సమీకరణాలు
- కులాలు, వర్గాల పేరుతో ఓట్ల రాజకీయాలు
- కలలో కూడా నెరవేరని హామీలతో ఊదరగొడుతున్న నాయకులు
- అధికారమే లక్ష్యంగా ప్రధాన పార్టీల హడావిడితో ముందుగానే మొదలైన ఎన్నికల సందడి
- అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజేపి అధికారం కోసం తహతహలాడుతున్నాయి
- దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రచార వ్యూహాన్ని కొనసాగిస్తున్న అధికార పార్టీ

ప్రభాతవార్త, ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:

తెలుగు(తెలంగాణ) రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలన్ని అధికారాన్ని ఏ విధంగా హస్తగతం చేసుకోవాలో వ్యూహరచన చేస్తున్నాయి. ముచ్చటగా మూడోసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని, హ్యాట్రిక్ సాధించాలని దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ 21 రోజుల పాటు పండగలా క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తుంది. రోజుకో ఎత్తుగడతో అన్ని వర్గాలను అన్ని కులాలకు ప్రత్యేక ప్యాకేజిలను ప్రకటిస్తూ ముందుకు సాగుతుంది.

2 లో..

## ప్రపంచానికి భారతదేశం విశ్వగురువుగా నిలిచింది

### కేంద్రమంత్రి పురుషోత్తం



2 లో..

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ప్రపంచానికి భారతదేశం విశ్వగురువుగా నిలిచిందని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా కేంద్రమంత్రి పురుషోత్తం రూపల పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారుల పర్యటన సందర్భంగా శుక్రవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని తన్వి బాంకెట్ హాల్‌లో మేధావుల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రూపాల మాట్లాడుతూ చైనా బోర్డర్‌లో యుద్దాన్ని అడ్డుకోవడం, 370 ఆర్టికల్ రద్దు, కరోనా నుంచి కోలుకోవడం ప్రపంచంలో కరోనాని భారత్ వాక్సిన్ కనిపెట్టి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

వివరాలు 2వ పేజీలో

## జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



8లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఈనెల 26న మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించవలసిన



8లో..

## ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన ట్రస్మా బృందం

### పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయించవచ్చని 2015లోనే కోర్టు తీర్పు ఇచ్చింది

### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు

## కేటీఆర్‌తో ఎమ్మెల్యే జోగురామన్న



8లో..

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగ నిరతిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా సాగింది.

# విద్యారంగంలో అభివృద్ధి దిశగా చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :** జిల్లాలో విద్యారంగం అభివృద్ధి దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రౌట సంకపల్లె గ్రామంలోని శాటిలైట్ సెంటర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు కంప్యూటర్‌పై ప్రాథమిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, విద్యాశాఖ, అనుబంధ శాఖల సమన్వయంతో మారుమూల ప్రాంతాల్లో సైతం విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మెంగుడుబాయి గూడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పిల్లలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, పిల్లల బరువు, ఎత్తు, ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమ అభివృద్ధి పనులను పరిశీలించారు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంజూరైన ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారతదేశం విశ్వగురువుగా నిలిచింది

(మొదటి పేజీ తరువాయి..)

ప్రపంచంలో భారత్ విశ్వగురువుగా పేరు రావడం, రష్యా యుద్ధంలో భారత్ తిరంగా జెండా పట్టుకుని వస్తే ప్రపంచ దేశాలు వందనాలు చేశాయన్నారు. జీ-20 సదస్సులో మోదీ అధ్యక్షతన వహించడం భారత్‌కు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, కో కన్వీనర్ మయూరి చంద్ర, పార్లమెంట్ ప్రభారి అల్జాపూర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావులరాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి శ్రావణ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు రజిని వైద్య, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వొడిసెల అర్జున్, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మొదలైన ఎన్నికల సందడి

(మొదటి పేజీ తరువాయి..)

అందరికి దగ్గర అవ్వాలనే ప్రయత్నం ఫలిస్తుందా? అటు దేశ రాజకీయాల్లోనూ, ఇటు రాష్ట్ర రాజకీయాల్లోను చక్రం తిప్పాలని అధినాయకుడు ప్రయత్నిస్తున్నాడు. పార్టీ నేతల్లో కొంత అసంతృప్తి ఉన్న అపరచాణిక్యుడుగా పేరు తెచ్చుకున్న రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల వ్యూహాన్ని ఏ విధంగా అమలు పరుస్తారో వేచి చూడాల్సిందే

**గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్...**

రేవంత్ రెడ్డి పీసీసీ పీఠాన్ని అధిష్టించిన తర్వాత కొంతమంది సీనియర్ నాయకులు ఆయన రాకను వ్యతిరేకించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు కార్యకర్తల మద్దతు బలంగా ఉంది. రేవంత్ వచ్చాకే కాంగ్రెస్‌లో కొత్త జోష్ వచ్చింది. అంతర్గత కుమ్ములాటలు ఎలా ఉన్నా, ఈసారి ఖచ్చితంగా అధికారాన్ని చేపట్టాలని గట్టి సంకల్పంతో ఉంది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు కొత్త సంకేతాలను పంపించింది. ఈ గెలుపు తర్వాత జూపల్లి, పొంగులేటి వంటి బలమైన నాయకులు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపడం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుంది. ఇదే ఊపుతో తెలంగాణలో కూడా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని తహతహలాడుతున్నారు. కొంతకాలంగా పార్టీ శ్రేణుల, కార్యకర్తల కార్యకలాపలతో చురుకుగా ముందుకు సాగుతుంది. దీనికి తోడు భట్టివిక్రమార్క పాదయాత్ర కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహానికి నాంది పలికింది. అంతర్గత కుమ్ములాటలు పక్కన పెట్టి కలిసి నడుస్తామనే పార్టీ శ్రేణుల్లో కలిగిస్తున్నారు. చాలాచోట్ల జాతీయ నాయకులతో బహిరంగ సభలు ఏర్పాటు చేసి పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలుండడం పార్టీ బలోపేతానికి సంకేతంగా భావించవచ్చు.

**తెలంగాణ రాష్ట్రం పై బీజేపి అధినాయకత్వం ప్రత్యేక దృష్టి....**

“నమో” మంత్రం ఈసారైనా తెలంగాణలో అధికారాన్ని తెచ్చి పెట్టగలదా? బీజేపీలో బలమైన నాయకత్వం లేకపోవడం వల్ల తెలంగాణలో కొంత వెనుకబడి ఉన్నారనే చెప్పవచ్చు. పార్టీ నాయకులు రోడ్‌షోలు, భారీ బహిరంగ సభలు నిర్వహించాలని వ్యూహరచన చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఓటమిని తెలంగాణ రాష్ట్రం పై పడకుండా జాగ్రత్తలు వహిస్తున్నారు. ఈ పార్టీలో కొత్త చేరిక లేకపోగా, బిజేపి నుండి కాంగ్రెస్‌లోకి కొంతమంది వలస వెళ్లడం జాతీయ పార్టీకి ఎదురదెబ్బే? కొన్ని ప్రాంతాలలో పార్టీలో అంతర్గత కలహాలు పొడచూపటం బాహాటంగా ఒకరినొకరు నిందించుకోవడం ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలు పంపుతాయో ఎదురు చూడాలి. ఏది ఏమైనాప్పటికిని తెలంగాణలో బిజేపి అధికారాన్ని చేపట్టబోతుందనే విషయాన్ని ప్రజల్లోకి గట్టిగా పంపించాలనే ప్రయత్నం సాగుతుంది. ఇప్పుడున్న పరిస్థితులను, పార్టీల స్థితిగతులను పరిశీలించినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేడి, సందడి మొదలైందని భావించవచ్చు. ఈ సమీకరణాలు ఏ పార్టీకి తోడవుతాయో బలాన్ని చేకూర్చుతాయో, ఓటరు నాడి పట్టడం వారి మానసిక స్థితిని ఊహించడం కష్టమే? ప్రజలు ఎవరికి పట్టం కడతారనేది వేచి చూడాల్సిందే?

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలు మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో విత్తన మరియు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలైన విత్తనాలు ఇవ్వాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకు అడిగినా అడగకున్నా విధిగా రశీదు ఇవ్వాలని ఆయన సూచించారు. రైతులు అడిగిన విత్తనాలు మాత్రమే ఇవ్వాలని, రైతులకు ఇష్టంలేని విత్తనాలను బలవంతంగా ఇవ్వకూడదని ఆయన తెలిపారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్‌ల వద్దనే కొనుగోలు చేయాలని, రశీదు అడిగి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ములుగు మండల వ్యవసాయాధికారి సంతోష్ పాల్గొన్నారు.

# ఆగమౌతున్న అప్పలోని కుంట చెరువు

### యదేచ్ఛగా కుంటలో మట్టి తోడుతున్న దండగులు

### చోద్యం చూస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు

### అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే మట్టి తవ్వకాలు



**మామునూర్ జూన్23 ప్రభాతవార్త:** బొల్లికుంట గ్రామానికి చెందిన అధికారపార్టీ మాజీ కార్పొరేటర్ భర్త ఊరిలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణం పేరుతో అప్పలోని కంట చెరువును ఇష్టారీతిగా మట్టిని మొరాన్ని తోడకుని జేబులు నింపుకుంటున్నా సండందిత రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు తెలియదు అనడం ఆశ్యర్యానికి గురిచేస్తుంది. ఇంత జరుగుతున్న గ్రామానికి చెందిన అధికారులు ఉన్నత అధకారులకు సమాచారం ఇవ్వక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కూడా కొందరు అక్రమంగా మట్టిని తోడుకుని విక్రయించగా, మరికొందరు చెరువు హద్దులు చెరిపేసి పంట పొలాలుగా మార్చి యదేచ్ఛగా కబ్జాకు పాల్పడినా అడిగే నాథుడు లేడని గ్రామస్థులు వాపోతున్నారు. అప్పుడు ఎవరు ఏం చేశారని అనే ధీమాతో ఇప్పుడూ రాత్రి పగలు లేకుండా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరపిసునతన్నారు. పరిసర ప్రాంతాల రైతులు ఇలా చెరువు అన్యాక్రాంతం అయితే పండించే పంటలకు వర్షపు నీరు ఎలా నిల్వ ఉంటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనాదికార పనులకు ఉపయోగించిన జెసిబి టిఎస్24 3864 ను తక్షనమే సీజ్ చేయాలని, చెరువును ఆగం చేస్తున్న నిందుతులపై సంభందిత అదికారులు కఠిన చరయలు తీసుకోవాలని గ్రామస్థులు రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలు లేక విలవిల

**కురవి, జూన్23, ప్రభాతవార్త**

మండలంలోని మొద్దులగూడెం ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మొద్దులగూడెం పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత నీళ్లు లేక విద్యార్థులు బయట దుకాణంలో నీళ్లు కొనుక్కోవాల్సిన దుస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దశాబ్ధి ఉత్సవాలమీద ఉన్న చిత్తశుద్ధి విద్యారంగంపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. పాఠశాలలో వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని లేనియెడల భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# గ్రామంలో లక్కపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి

**నెక్కొండ, జూన్ 23, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రంలో ఉన్న చల్ల గోదాము నుండి వెలువడుతున్న లక్క పురుగులు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నందున వాటి నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని చల్లా శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. గ్రామంలోని అప్పల్‌రావుపేట రోడ్డులోని చల్లా గోదాములు సముదాయము నుండి లక్క పురుగులు వస్తూ గ్రామంలోని గృహాలలో షాపుల యందు భోజన పదార్థాలపై వాలుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నందున ఇట్టి లక్క పురుగుల నివారణకు తగు చర్యలు తీసుకొని లక్క పురుగులను నివారించి గ్రామ ప్రజలకు సహకరించాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ యమున రంజిత్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గోదారం ఇంచార్జి రమేష్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. సమస్యను ఐదు



రోజుల్లో పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

# విద్యుత్‌ఘాతంతో రెండు ఆవులు మృతి

**మరిపెడ, జూలై23, ప్రభాతవార్త**

విద్యుత్‌ఘాతంతో రెండు ఆవులు మృతిచెందిన సంఘటన మండలంలోని ఎల్లంపేట శివారు సోమ్లతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన భూక్య పాప, అజ్మీర సురేష్‌లకు చెందిన రెండు ఆవులు మేత కొరకు తండా సమీపంలోని బీడులోకి వెళ్లాయి. ఆవులు మేత మేస్తున్న సమయంలో కిందికి వాలి ఉన్న విద్యుత్‌వైర్లు ఆవులకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు ఒక్కోదానికి రూ.75వేలు ఉంటుందని తెలిపారు. ఒకేసారి రెండు ఆవులు మృతిచెందడంతో బాధిత కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయాయి. వీరు పెదవారు కావడంతో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.



# ఘనంగా డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవాన్ని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనం తరం రమాదేవి మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భాతర ఉమ్మడి ప్రభుత్వంలో కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం జరిగిందని అన్నారు. ఆనాడు దేశ విభజనను వ్యతిరేకించిన వ్యక్తిగా శ్యామ్ ప్రసాద్ మత ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేయడం గాంధీ, నెహ్రూలను వ్యతిరేకిస్తూ ఉమ్మడి ప్రభుత్వం నఉంచి మంత్రిపదవికి రాజీనామా చేసి బయటకు వచ్చిన జన సంఘ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానమంత్రులు రెండు జెండాలు, రెండు విధానాలు ఏ విధంగా సాధ్యం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఏక్ దేశ్ మే దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా నహీ చలేగా అని ప్రజా ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జమ్మూ కాశ్మీర్ భారత్‌లో అంతర్గాభాగమేనని, జమ్మూ కాశ్మీర్‌కి వెళ్తే అక్రమంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని అరెస్ట్‌చేసి జైళ్లో వేసి కొద్దిరోజుల్లోనే చంపివేయడం జరిగిందన్నారు. ఈ హత్యకు ప్రధాన కారణంను ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోయిందని పేర్కొన్నారు. ఆ రోజును బలిదాన్ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి శ్రావణ్‌రెడ్డి, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, సీనియర్ నాయకులు న్యాయవాది వినోద్ కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్, వెంకటపతి, సురేష్, తదితరులు ఉన్నారు.

# బాసర సరస్వతి అమ్మవారికి కళాకారుల కళార్చన

ముధోల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలోని కోటిగాజుల మండపంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు కూచిపూడి కథ, భరతనాట్యం, పాటలు, కవిత్వాలు చెబుతూ చేపట్టిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారికి కళ అంటేనే అమితమైన ప్రేమ దీనితో కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రదర్శించి అమ్మవారికి కళార్చనగ అందించారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టగా కూచిపూడి భరతనాట్యం,విశ్వకళ మండలి వ్యవస్థాపక చైర్మెన్ రామ నర్సయ్య, కె.అలివేలు సంస్థ ప్రధాన కార్యదర్శి తమ నేతృత్వంలో చిన్నారులచే



నృత్యాలు చేశారు. అదేవిధంగా కార్తికేయ కథక్, కూచిపూడి నృత్య కళాశాల కూకట్‌పల్లి హైదరాబాద్ డ్యాన్స్ మాస్టర్ వివిఎస్ దీప్తి ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన నృత్యాలకు ఆలయ అధికారులు, భక్తులు చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయరామారావు, ఏఈవో సుదర్శన్‌గౌడ్, సూపరింటెంట్ సంజు, శివరాజ్, విలాస్, గోపతఆల్‌సింగ్, రాజేంధర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన ట్రస్మా బృందం

**-పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయించవచ్చని**

**2015లోనే కోర్టు తీర్పు ఇచ్చింది**

**-ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు**



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై ప్రైవేట్ పాఠశాల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, వివిధ మండలాల ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్నారని జిల్లాలోని కొంతమంది విద్యార్థి సంఘ నాయకులు కొన్ని పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని, అధికారులు పాఠశాల యాజమాన్యాలకు ఫోన్ చేసి పుస్తకాలు అమ్మితే పాఠశాల సీజ్ చేస్తామని అంటున్నారని వారు తెలిపారు. కేవలం తల్లిదండ్రుల సౌకర్యార్థం మాత్రమే పుస్తకాలని మేము పాఠశాలలో విక్రయించడం జరుగుతుందని, దీనిలో ఎటువంటి లాభాపేక్ష లేదని వారు తెలిపారు. ఆ పుస్తకాలను కూడా ఎంఆర్‌పి ధరలకు మాత్రమే అమ్మడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో పుస్తకాలు అమ్ముకోవచ్చని, ఎంఆర్‌పి ధరల ప్రకారమే అమ్మాలని, విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయరాదని హైకోర్టు తీర్పు 2015లో వెలువడిందని, దీనికి సంబంధించిన కోర్టు ఆర్డర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్దన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర సిద్దయ్య, కస్తూరి పద్మ చరణ్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, వివిధ మండలాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో మూగజీవాలు మృతి

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల కేంద్రంలోని భట్టి గల్లీలో శుక్రవారం విద్యుద్ఘాతంతో మూగజీవాలు మృతిచెందాయి. మురుగు కాలువకు సమీపంలో ఉన్న స్థంభానికి విద్యుత్ సరఫరా కావడంతో నాలుగు పందులు అక్కడికక్కడే వరుసగా మృతిచెందాయి. ప్రతీరోజు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అదేవిధంగా విద్యార్థులు సైతం పాఠశాలకు వెళ్తుంటారు. స్థంభానికి సమీపంలోనే మూగ జీవాలు మృతిచెందిన విషయం స్థానికులు గమనించడంతో సమీపంలోనే ఆడుకునే చిన్నారులకు ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో స్థంభాలకు అక్కడక్కడ విద్యుత్ సరఫరా అవుతూ ప్రమాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.



నిర్మల్ వార్త



# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఒలంపిక్ డే రన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం రోజు ఒలంపిక్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, విద్యాధికారి రవీంధర్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ బాధ్యులు శ్రీధర్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అన్నిరంగాలలో ఉత్సాహంతో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు పాకాల రాంచందర్, కెటా అధ్యక్షులు బుక్కె రమేష్, కార్యదర్శి భోజన్న, సెక్రటరీ రమణరావు, అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి శాముల్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి అన్నపూర్ణ, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల రవి హైస్కూల్, శాంతినికేతన్ హైస్కూల్ విద్యార్థులు, లక్కీ క్రికెట్ అకాడమి విద్యార్థులు భూమన్న, రామారావు, జమున సంగీత, వెన్నెల, అంబాజీ, ఎం.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, దేవెంధర్, సుందర్‌సింగ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోడ్ రాకముందే బీసీలకు రుణాలు అందించాలి

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఎన్నికల కోడ్ రాకముందే బీసీ రుణాల కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ బీసీ రుణాలు అందించాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలో ఉన్న ఇతర కులాలవారికి కూడా బీసీ రుణాలు అందించాలని వారు ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహంతో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి ఒక్క ఓటు కూడా వెయ్యరని అన్నారు. మరోవైపు ప్రతీనెల 15వ తేదిన నియోజకవర్గంకు 50 మందికి మాత్రమే బీసీ రుణాలు ఇస్తే పెట్టుకున్న 100 శాతంలో 5 శాతం మందికి మాత్రమే బీసీ రుణాలు వస్తాయని, కావున ప్రతీనెల 15వ తేదిన నియోజకవర్గంకు 2000 మందికి బీసీ రుణాలు అందిస్తేనే అందరికి బీసీ రుణాలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఒకవేళ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల(కోడ్) నియమావళి వస్తే మళ్లీ 2018 పరిస్థితి ముందుకు వస్తుందని అన్నారు.

# పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కార్పొరేట్ సర్వే జిఎంగా విధులు నిర్వహించి ఈ నెలాఖరున పదవీ విరమణ పొందుతున్న గోవర్ధన్ రెడ్డికి సింగరేణి ఆర్జీ 2 కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై శాలువా కప్పి సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

మంచిర్యాల వార్త

## పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించిన సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు

### -ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేయూత

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



సిసిసి సింగరేణి పాఠశాల 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు యామిని, వంశీ, రాము, రోహిత్‌లను సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు ప్రోత్సహిస్తూ ప్రశంసా పత్రం, నగదు పురస్కారంతో ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రావు, పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు, పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల బోధన- బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవాకార్యక్రమాలను కొనియాడుతూ పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్, సింగరేణి యాజమాన్యం తరుపున తమ సంపూర్ణ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, శ్రద్ధాసక్తులతో చదువుకొని ఉన్నత స్థితిని పొంది, దేశ పురోగతిలో భాగస్తులు కావాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం విద్యార్థుల కొరకు సహపాఠ్యాంశాలైన సంగీతం, చిత్ర లేఖనం, స్కౌట్, స్పోర్ట్స్ లకి శిక్షకులను ఏర్పాటు చేసే బాధ్యత తీసుకోబోతున్నట్లు ప్రకటించారు. పూర్వ విద్యార్థి సంఘం ఏర్పాటు చేయబోయే సహపాఠానయంశల శిక్షకుల, బాధ్యతలో..నేను సైతం అంటూ ఎంతో విశాల హృదయంతో ఈ సత్కారంలో పాలుపంచుకుంటాం అంటూ.. ఆ శిక్షకులలో ఒకరైన సంగీతం మాస్టారు జీతభత్యాల బాధ్యత మన పూర్వ విద్యార్థి ధాత్రి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత కట్టా రఘువేంద్రరావు ప్రకటించడం చాలా హర్షనీయం అని, అందుకు వారికి యావత్ సింగరేణి పాఠశాల కుటుంబం తరుపున పూర్వ విద్యార్థి సంఘం తరుపున కృతజ్ఞాభివందనాలు తెలియజేశారు. ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం, ప్రస్తుత విద్యార్థులకు, పూర్వ విద్యార్థులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి దొరికిన సమ్మయ్య, కోశాధికారి దప్పు సమ్మయ్య, మహా సమ్మేళన సమన్వయకర్తలు రాజారెడ్డి, వాణిశ్రీ, పూర్వ విద్యార్థుల సంఘం మెగా కమిటీ సభ్యులు బేతి తిరుమల రావు, రంగు శ్యామ్‌సుందర్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్యామ్‌సుందర్ రెడ్డి, శంకర్, సురేందర్ రెడ్డి, నల్ల సంపత్, జక్కుల మల్లేష్, పెండ్లి సురేందర్, గోసిక మనోజ్, కృష్ణవేణి, రేఖారాగూర్, ప్రజ్ఞ, సాగర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహం కోసం స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ

మంచిర్యాల, ప్రభాతవార్త



తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలో బెల్లంపల్లి చౌరస్తాలోని సర్కిల్లో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ప్రతిష్టించుటకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బెల్లంపల్లి చౌరస్తానందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని స్థలం కేటాయించాలని పలుమార్లు జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించినప్పటికి ఇప్పటివరకు ఈ విషయంలో ఎవరి వద్ద నుండి కూడా సరైన స్పందన రాకపోవడం దురదృష్టకరం కాబట్టి ఈ విషయంలో నబంధ వర్గాలను ఏకం చేస్తూ బెల్లంపల్లి చౌరస్తాలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మచ్చేర్ల సదానందం, పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టాల మల్లేష్, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్,కోశాధికారి నల్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు పెద్దపల్లి సూరన్న, వియ్యాల సత్తన్న, పట్టణ కార్యదర్శులు వెన్నంపల్లి రవి, సమాయ కార్యదర్శులు గడ్డం సుధాకర్, ఎంబడి కిషన్, వైద్య రవి, కుడక మోహన్, గుమ్ముల శ్రీను, గుమ్ముల సుదర్శన్‌లతో పాటుగా బీసీ సీనియర్ నాయకులు అందే తిరుపతి, కలవల సుధాకర్ రావు, ఏదునూరి రమేష్, బింగి సుధాకర్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి

చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నస్పూర్ కాలనీ సింగరేణి డిస్పెన్సరీలో నిర్వహించిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమానికి శ్రీరాంపూర్ జియం సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న అన్ని గనులు విభాగాలలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ పరిసరాలను, కార్యాలయ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , ప్రతి ఒక్కరూ వరిసరాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే ఎటువంటి వ్యాధులకు గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని కోరారు. ఇటీవల నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు జనరల్ మేనేజర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డీజీయం(పర్సనల్) అరవింద రావు, డివైసిఎంవో డాక్టర్ పి.రమేష్ బాబు, మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ మురళీధర్, డాక్టర్ లోక్ నాథ్ రెడ్డి, ఫిట్ కార్యదర్శి రమేష్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో రైతులు హర్షం

ముథోల్, ప్రభాతవార్త :

ముథోల్ నియోజకవర్గ పరిధిలోని భైంసా, బాసర, తానూర్, కుభీర్, ముథోల్ మండలాల్లో శుక్రవారం ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో వ్యవసాయ పనులు ప్రారంభదశలో ఉండడంతో రైతులు తొలకరి వర్షాలతో మేలు చేకూరుతోందని రైతులు హర్షం వ్యక్తం



చేస్తున్నారు. వేసవి వడగాల్పులతో తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజలకు కొంత మేరకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

## పదవి విరమణ పొందబోతున్న అధికారిని సన్మానించిన మందమర్రి జియం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా జియం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నెల 30వ తేదీన పదవి విరమణ పొందబోతున్న వై.గోపాలకృష్ణమూర్తి జియం అండ్ ఎం.ఒ.సి.పి.సి.ఎస్ అధికారిని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.వో.టు.జియం. రాజేశ్వర్ రెడ్డి, డి.జి.ఎం. పర్సెన్ సురేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామసుందర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ కేంద్రం పనులపై సమీక్ష సమావేశం

నస్పూర్, ప్రభాతవార్త



గతంలో మూసివేయబడిన చెన్నూర్ 2 ఇంక్లైన్ గని ఆవరణలో ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ కేంద్రం పనులపై శుక్రవారం జియం కార్యాలయంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి, జనరల్ మేనేజర్ (సోలార్) జానకి రామ్‌లు అధికారులు, కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ మూసివేయబడిన చెన్నూర్ 2 ఇంక్లైన్ గని ఆవరణలో 11 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి పనులను వీలైనంత తొందరగా పూర్తి చేసి, అక్టోబర్ నెలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని, అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత కాంట్రాక్టు కంపెనీ ప్రతి నిధులకు సూచించారు. ఇప్పటివరకు జరిగిన పనులపై కూలంకుషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ జి.రమేష్ బాబు, డీజీఎం(ఏరియా వర్క్‌షాపు) బి.చంద్రశేఖర్ రెడ్డి, డిజిఎం(సోలార్) శ్రీనివాస్, ఎస్ఈ (సోలార్) అప్పారావు, ఎస్ఈ(ఏరియా వర్క్‌షాప్) రాకేష్, సోలార్ ఎనర్జీ ఎనీవ్ కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస రాజు, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పదకత సాధించాలి

### -రీజనల్ సేఫ్టీ జియం కె.హెచ్.ఎన్.గుప్తా

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో మందమర్రి ఏరియా జియం జి.మోహన్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా రీజనల్ సేఫ్టీ జియం కె. హెచ్.ఎన్ గుప్తా ఆధ్వర్యంలో అన్ని గనులు డిపార్ట్‌మెంట్ల సేఫ్టీ అధికారులు ఇతర ఉన్నతాధికారులతో సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా రీజనల్ సేఫ్టీ జి.ఎం.కె.హెచ్ ఎన్ గుప్తా మాట్లాడుతూ ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని అధికారులకు సూచించారు.

# తూ.తూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

జైనూర్, ప్రభాతవార్త :





మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ తిరుమల విశ్వనాథ్, అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూ.తూ మంత్రంగా కొనసాగింది. సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే వ్యవసాయ, ఆరోగ్య, విద్య, శిశు సంక్షేమ, మిషన్ భగీరథ శాఖల పనితీరుపై సంబంధిత అధికారులు వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రస్తావన చేశారు. అందులో మిషన్ భగీరథ పనితీరుపై మండల సర్వసభ్య సభ్యులు సర్పంచ్‌లు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు లాగా గ్రామాలకు సరఫరా కావడం లేదని భగీరథ అధికారులకు ప్రతీ సర్వసభ్య సమావేశంలో ప్రశించినప్పటికి మార్పు రావడం లేదని నిలదీశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. అధికారుల పనితీరు మారాలని ఉపాధ్యాయులు సమయం పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎంపీడీఓ ప్రభుదయ మాట్లాడుతూ జడ్పీ వైస్ చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అడిషనల్ కలెక్టర్ ఆదేవాల మేరకు మూడు అంశాలపై తీర్మాణాలు చేయడం జరుగుతుందని అందులో ఎంపీడీఓ కార్యాలయం ముందు కాంప్లెక్స్‌తో పాటు సులబ్ కాంప్లెక్స్ పనులు పూర్తి , మూత్రశాలలు ఏర్పాటు చేయడానికి ప్రజల సౌకర్యార్థం మూడు అంశాలపై తీర్మాణం చేయాలని అన్నారని సభ్యుల ఆమోదించి తీర్మాణాన్ని పంపించడం జరుగుతుందని అన్నారు. చివరగా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్ రావు మాట్లాడుతూ అధికారుల పనితీరు మెరుగపడాలని అధికారులు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో నిధులు మంజూరు చేస్తూ ఎంతో కృషి చేస్తుందని ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సమన్వయంగా పనిచేసి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. సర్వసభ్య సమావేశాన్ని 45 నిమిషాల నుండి గంటలోపు నాలుగైదు శాఖల పనితీరుపై చర్చ జరిగి మిగితా శాఖల పనితీరుపై చర్చ జరగకుండానే ముగించడంతో కొందరు సర్పంచ్‌లు అంత గ్గతంతో అసంపృప్తి వ్యక్తం చేశారు. ఎన్ని సర్వసభ్య సమావేశాలు జరిగిన అధిక కొంత మంది అధికారుల పనితీరు మారటం లేదని కొందరు సర్పంచ్‌లు, సర్వసభ్య సమా వేశం అనంతరం బయటకు వస్తూ అసంతృపత్తి తెలిపారు. ఎన్నిసార్లు జరిగిన సర్వసభ్య సమావేశంలో కొందరు అధికారుల పనితీరుపై నిలదీసిన తీర్మాణాలు చేసిన ఎలాంటి చర్యలు లేవని అన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపిపి లక్ష్మణ్ యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మడావి భీంరావు, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు కుంరం భగవంతరావు, ఎంపిడీఓ ప్రభుదయ, సూపరింటెండెంట్ రామ్‌చందర్, సీనియర్ అసిస్టెంట్ మోహన్, పంచాయతీ సీనియర్, జూనియర్ కార్యదర్శుల సంఘాల అధ్యక్షులు చెన్న మధుకర్,ప్రేమ్ సాగర్, మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఆడే ధర్మేందర్, ఐకేపి ఎపిఎం సుజాత, ఎంపిటిసిలు, సర్పర్‌లు,వివిధ శాఖల ధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

## -జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

ముఖ్య మంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు వరంలాంటిదని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరుకు కృష్ణారావు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని బారెగూడ గ్రామానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీఠ వేస్తున్నారని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం వారికి భరోసాగా నిలస్తుందన్నారు. బారెగూడ గ్రామానికి చెందిన సాయిశ్రీ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో మంజూరైన 22 వేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ



కార్యక్రమంలో బారెగూడ సర్పంచ్ విమల సంతర్, కాగజ్‌నగర్ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :






కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామ పంచాయతీ పరిధిలో గల నందిగూడ గ్రామంలో శుక్రవారం స్పర్శ ఫౌండేషన్ మరియు సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ రవి కిరణ్ చైతన్య, పేపర్ మిల్లు వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మిల్లు వైస్ ప్రెసిడెంట్ మిశ్రా, జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడమే స్పర్శ ఫౌండేషన్ యొక్క లక్ష్యమని, ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిల్లు ప్రతినిధి తుమ్మ రమేష్, గ్రామ సర్పంచ్ ముంజం రమేష్, కార్యదర్శి రాజేశ్వర్, వార్డు మెంబర్ షిండె శ్రీనివాస్, మిల్లు ఆసుపత్రి సిబ్బంది జయసింహ, సిస్టర్ సుజా, తస్నీరు. విజయ్ సంతోష్, ఆశా వర్కర్లు నికోడె జమున, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# గడప గడపుకు బీజేపి కార్యక్రమం

## -బీజేపి అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు బీజేపి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 76వ బూతులో ఇంటింటికి తిరుగుతూ నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల పాలన కరత్రాలను అందజేస్తూ నరేంద్ర మోడీ పాలన గురించి ప్రజల్లో అడిగి తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు భూషగిరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు శైలజ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ,అడ్వకేట్ అల్లి వసంత్, సభ్యులు జాడి మధుకర్, సుదర్శన్ ,తాటి వెంకటేష్ , అనిల్, రమేష్, రాజయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవి బలి

కౌటాల, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని సదాశివ పేట ఇండియన్ పెట్రోల్ పంప్ వెనకాల గల ట్రాన్స్‌ఫార్మర్‌కు శుక్రవారం ఉదయం నదీమాబాదుకు చెందిన కామ్రే ఆత్మారావు ఆవు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి మృతి చెందింది. గతం లోనూ ఇదే ట్రాన్స్‌ఫార్మర్‌కు ఒక గేదె, ఒక ఆవు విద్యుత్‌షాక్‌తో మృతిచెందాయి. అయినప్పటికి విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ఉట్టు ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ డిపాజిట్లపై అందిస్తున్న అత్యధిక వడ్డీరేట్లు, తక్కువ వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని టిజిబి హెచ్‌యుబి మేనేజర్ గొల్లపల్లి శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం లోకల్ వెల్మల్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మాధాపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు అందిస్తున్న రుణాలు, వివిధ పథకాల గురించి వివరించారు. తక్కువ వడ్డీకి గృహ, వాహన,బంగారంపైన రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా సకాలంలో రుణాలు చెల్లించి, వడ్డీ రాయితీ లాభాలు పొందుతూ బ్యాంక్‌లో పొదుపు చేస్తూ సొంత, బ్యాంక్ అభివృద్ధికి తోడుగా ఉండాలని పీఎంజిబివై , పిఎం ఎస్‌బి వై, ఎస్‌బి ఐ జనరల్, ఎస్బిఐ లైఫ్ చైల్డ్ పాలసీ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంజరి కవిత రాజేశ్వర్, ఫీల్డ్ అఫీసర్ మనోహర్, మేనేజర్ రేఖ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు అంటే భయం లేదు.. ప్రజలంటే ప్రేమ లేదు

- సమస్యలు వదిలేసి సంబరాలు జరుపుకోవడం విచిత్రం
-రెవెన్యూ అధికారి ట్రైబల్ రైతులను బెదిరించడం సరికాదు..
- పట్టాదారుడుపై కాకుండా మరోవైపు అధికారులు వత్తాసు
-సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి
- అధికారులు రాని వాళ్లకు మెమోలు జారీ చేయాలి
-ఎంపీపీ, జడ్పీటీసీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:








మండల ప్రజా పరిషత్ అంటే భయమే లేకుండా పోయిందని, ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి 18 మంది అధికారులు ఉంటే తొమ్మిది మంది రావడం, 10 ఎంపీటీసీల్లో కేవలం ఐదుగురు, 29 సర్పంచుల్లో 10 మంది కూడా రాకపోవడంపై చూస్తుంటే తలమడుగు మండల ప్రజలపై వారి వారి గ్రామాలపై ఎటువంటి చిత్తశుద్ధి లేదని, ఇలాంటి అప్పుడు అధికారులుగా ప్రజాప్రతినిధులు ఎందుకు పని చేస్తారో ఏమో అధికారులు అంటే భయం లేదు. ప్రజలంటే ప్రేమ లేదు. అన్నట్లు తయారైంది. తలమడుగు మండల పరిస్థితి. తలమడుగు మండలంలోని ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అంతంత మాత్రంగానే వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు అధికారులు మూడు నెలలు చేసిన కార్యక్రమాలపై వివరించగా అధికారులపై ప్రజాప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. మిషన్ భగీరథ అధికారులపై మండిపడ్డ సర్పంచులు ప్రతి సమావేశంలో మిషన్ భగీరథ పనులపై మాట్లాడాలంటేనే సిగ్గుగా ఉందని, ఎంత చెప్పినా ఏమి చెప్పినా లాభం లేకుండా పోయిందని తలమడుగులో చేసే కాంట్రాక్టర్‌కైతే పనిపై శ్రద్ధ కూడా లేదని ఎక్కడ పనులు అక్కడే వదిలేసి వెళ్తారు.కాంట్రాక్టర్ పనితీరు బాలేదు అంటే కూడా అధికా రులు ఆయననే వెనకే యడంపై ఆశ్చర్యం గా ఉందని సంవత్సరాల గడుస్తున్న పనులు కాక కాంట్రాక్టర్‌తో ఇబ్బం దులు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఉన్నప్పటికీ ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్పంచులు అధికా రులను నిలదీశారు. వెంటనే ఆయనను కాంట్రాక్ట్ నుంచి తొలగించాలని కోరారు. టెన్త్ ఫలితాలు మంచి ఉత్తీర్ణత మండల వాసులు సాధించడంపై ప్రజా ప్రతినిధులు అధికారులు ఎంఈఓకు అభినందనలు తెలియజేశారు. చర్లపల్లి సర్పంచ్ మా పాఠశాలలో సమస్యలున్న చెప్పిన కూడా ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం లేదని పాఠశాలను సందర్శించడానికి జిల్లా అధికారి వచ్చినప్పుడు కూడా స్థానిక సర్పంచ్‌కి సమాచారం ఇవ్వకపోవడంపై ఎంఈఓపై మండిపడ్డారు. పశుసంవర్ధక శాఖ డాక్టర్ డీడీలు కట్టుకోమని మీరు చెప్తేనే కట్టారని 10 నెలలవుతున ఇప్పటికీ అటు యూనిట్లు రాక ఇటు అప్పు తెచ్చిన డబ్బులు వడ్డీలు కట్టలేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని, ఎన్ని రోజులు రాకపోతే మీరు ఎందుకు లబ్ధిదారులతో డీడీని కట్టించారని డాక్టర్‌ను సర్పంచ్ కరుణాకర్‌రరెడ్డి నిలదీశారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి ఆర్ఐ మూడు నెలలుగా చేసిన పనులపై వివరించగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో చాలా గందరగోళం ఉందని సర్పంచులు వాపోయారు.తలమడుగు సర్పంచ్ కళ్యాన్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ డోర్లి గ్రామం ఏజెన్సీ ప్రాంతంలో ఉంది ఆగ్రామంలో ట్రైబల్ వ్యక్తి భూమిని ఆక్రమించుకోవడానికి కొంత మంది పన్నాగాలు కడుతున్నారని, ఆదివాసీలను మీరు బెదిరిస్తున్నారని పట్టా ఉండి మోకాపై ఉండి వ్యవసాయం చేస్తున్న వ్యక్తి లాభం చేయకుండా మరో వ్యక్తి లాభం చేసే విధంగా అధికారులు చేయడం తప్పని ఆదివాసీలను బెదిరించి పట్టాను లాక్కోవడానికి భూమిని లాక్కోవడానికి చూస్తే వాళ్లు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సభాధ్యక్షుల వారికి తెలియజేశారు. లబ్ధిదారుడికి సహాయ పడకుండా ఇంకొక వ్యక్తికి వత్తాసు పలకడం వెనకాల ఏదో అంతరాయం ఉందని వాపోయారు. పెండింగ్‌లో ఉన్నటువంటి రేషన్ కార్డులను ఇతర సమస్యలపై క్లుప్తంగా పేపర్‌పై రాసిన మీరే పెండింగ్‌లో ఎటువంటివి లేవు అని చెప్పడం వెనకాల ఏముందని తెలియకపోతే తెలియదని చెప్పండి లేకపోతే సమావేశానికి రావద్దని మేము ఏం చెప్పినా నీకు తెలియకపోతే చెవిటి వాడి దగ్గర శంకు ఊదినట్లుగా మీ వ్యవహారం ఉందని రెవెన్యూ అధికారిపై సర్పంచ్ ఇలా వాపోయారు. దశాబ్ది ఉత్సవాల్లో ఏమో చేశామని గొప్పలు చెప్పుకుంటూ అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదని, 24 గంటల కరెంట్ చెప్పున్నారు. కానీ 12 గంటలకు కూడా కరెంట్ రావడం లేదని, అంతేకాదు గ్రామ పంచాయతీ నిధుల్లో సమస్యలు ఉందని, మిషన్ భగీరథ పనుల్లో సమస్యలు ఉన్నాయని, ఎక్కడి సమస్యలు అక్కడ ఉంచుకొని సమస్యలను పక్కనపెట్టి సంబరాలు జరుపుకోవడం విచిత్రంగా ఉందని సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి ఎద్దేవ చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో ఏవైతే వాస్తవాన్ని తీసుకొచ్చేలా ప్రచారం చేయడం సరికాదన్నారు. దళితబంద్‌లో వచ్చిన ఫోర్‌వీలర్ వెహికల్ డబ్బులు పడలేకపోవడంతో ఫైనాన్స్ వాళ్లు ఆ వైకిల్‌ని గుంజుకుపోయే పరిస్థితి నెతకొందని జడ్పీడీసీ గోక గణేష్‌రెడ్డి అధికారిపై మండిపడ్డారు. ఒక్కరేమో డీడీ ఇచ్చానని, మరొకరేమో డీడీ ఇవ్వలేదని మధ్యలో లబ్ధిదారుడు ఇబ్బంది పడే విధంగా అధికారులు వ్యవహిరంచడం సరికాదన్నారు. ఎంపీపీ కళ్యాణలక్ష్మి రాజేశ్వర్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు చెప్పినటువంటి సమస్యలను జిల్లా అధికారులతో మాట్లాడి త్వరలో ప్రతి సమస్యను తీర్చే విధంగా చూస్తామని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణలక్ష్మి రాజేశ్వర్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, వైస్ ఎంపీపీ దివ్యమాదవ్; ఎంపీఓ దిలీప్‌కుమార్, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను బీజేపి నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా బీజేపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళురల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునికి భారతీయ జనతా పార్టీ (బీజేపి) పూర్వీకుడైన భారతీయ జనసంఘ్ (బిజేఎస్)ని స్థాపించి పరిశ్రమ, సరఫరా మంత్రిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, న్యాయవాది, విద్యావేత్త అని కొనియాడారు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన ఆయన జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడని ఆర్టికల్ 370, 35-ఏల ద్వారా ప్రత్యేక హక్కులు కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోవ విజయ్‌కుమార్, బిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు కొట్రంగే సాగర్, కోదిరిపాక కమలాకర్, బీజేపి నాయకులు కుమురం తిరుపతి, నాని, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఘనంగా ఐటీడీఏ ఈఈ భీంరావు జన్మదిన వేడుకలు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఐటీడీఏ ఈఈ భీంరావు పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసండ్ల ప్రభాకర్,బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణిరాజేశ్ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో బాగుండాలని కోరారు. ఉద్యోగసేవలో ముందు ఉండి ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని ఈఈ బీంరావుకి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్ష తెలిపారు. ఈకార్యక్రమంలో జుబేర్, అబ్రార్, ఫారూఖ్ పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేద ప్రజలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

-నేరడిగొండ లీడ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనీకి అనుకొని ప్రభుత్వ భూమిలో చేసిన ప్లాట్లను అర్హులైన నిరుపేద ప్రజలకు ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని లీడ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ పవన్‌చంద్రకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎండి సద్దాం సయ్యద్ సబీర్, సయ్యద్ నసీర్, అర్షద్, అఖిల్ పాల్గొన్నారు.

## వారంత సంతలో స్వచ్ఛతా పక్వాడా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం నిర్వహంచిన వారంత సంతలోని చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా యాజమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గతంలో గవర్నర్‌పై వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి
- జర్నలిస్టుపై దాడిచేసిన కౌశిక్‌రెడ్డిని వెంటనే అరెస్ట్‌చేయాలి
- జిల్లా ముదిరాజ్ మహా సభ నేతలు, జర్నలిస్ట్ సంఘాల డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ముదిరాజ్‌లను కించపర్చేలా మాట్లాడడమే కాకుండా జీఎస్ఆర్ టివి ప్రతినిధిని కిడ్నాప్ చేసి ఆయనపై పాశవికంగా దాడిచేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ నేతలు, ముదిరాజ్ జర్నలిస్టు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దుర్భాషలాడిన, దాడిచేసిన వారికి జెయిశిక్ష వేసి, జరిమానా విధించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని వారు గుర్తుచేశారు. ఈసందర్భంగా ముదిరాజ్ మహాసభ, జర్నలిస్టు సంఘ నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహికి ఎమ్మెల్సీ పదవి ఎట్లా కట్టబెట్టారని మండిపడ్డారు. ఆయన ఎమ్మెల్సీ పదవిని గవర్నర్ కూడా తిరస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని తెలియజేశారు. ముదిరాజ్, జర్నలిస్టు అని చూడకుండా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడి దాడిచేయడంపై రాష్ట్ర ముదిరాజ్ నేతలందరూ మండిపడుతున్నారన్నారు. గతంలో గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి దుమారం లేపిన కౌశిక్ రెడ్డి తాజాగా హుజురాబాద్‌లో తన ఉనికి కోసం అడ్డదారులు తొక్కుతూ త్యాగాలతో పునీతమైన అమరవీరుల స్తూపాన్ని కూల్చివేసి కేవలం శిలాఫలకంలో తన పేరును ఉండాలని పాకులాడే కౌశిక్‌రెడ్డికి పాడె కట్టేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కౌశిక్‌రెడ్డి ముఖ్యమంత్రి అండతో రోజు రోజుకు తన స్థాయిని మరిచిపోయి ఒక వీధి రౌడీలాగా ప్రవర్తిస్తున్నాడని తెలియజేశారు. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలంటే ఇలాంటి వారిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈటెల రాజేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ముదిరాజ్ జాతిపై నోరు పారేసుకున్న పాడి కౌశిక్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా, అన్ని మండల కేంద్రాల్లో పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మలు దగ్ధం చేయాలన్నారు. కౌశిక్‌రెడ్డి ముఖ్యమంత్రి అండదండలతో ఇదంతా చేస్తున్నాడని, దీనికి గాను ముఖ్యమంత్రి కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలి

### -ఆర్కే-6 గని మేనేజర్ ఇ.తిరుపతి

నస్పూర్, ప్రభాతవార్త

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్కే-6 గని మేనేజర్ ఇ.తిరుపతి అన్నారు. స్వచ్ఛతా పక్వాడా, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఆర్కే-6 కొత్త రోడ్ వార సంతలో స్థానికులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి, బట్ట సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్కే-6 గని మేనేజర్ ఇ.తిరుపతి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం కారణంగా పర్యావరణంతో పాటు సమస్త మానవాళికి ముప్పు పొంచి ఉందని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి, క్లాత్ బ్యాగ్‌లను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-6గని సేఫ్టీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పిట్ ఇంజనీర్ శ్యామ్ కుమార్, ఇంజనీర్ ఆర్.మహేష్, గుర్తింపు సంఘం నాయకులు ఇప్ప భూమయ్య, వెంగల కుమారస్వామి, ఎ.ఐ.టి.యు.సి నాయకులు సంఘం సదానందం, తోట మహేష్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



బాలికల ఆశ్రమ పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం డిటిడిఓ మణెమ్మకు ఆశ్రమ పాఠశాలలను యధా విధంగా కొనసాగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో సుమారు 800 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆ పాఠశాలలో అధికారులు స్పోర్ట్స్ స్కూల్ నిర్వహిస్తోందని దీంతో ఆశ్రమ పాఠశాలలో చదివే బాలికల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లేకుండా పోతుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఆశ్రమ పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ డిటిడిఓ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్, జిల్లా ఉపాధ్యాక్షుడు నిఖిల్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దినకర్ ఉన్నారు.

## డబుల్ బెడ్ రూం డ్రాలో రాని వారికి స్థలం కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



డబుల్ బెడ్ రూం డ్రాలో పేర్లు వారికి స్థలంతో పాటు మూడు లక్షల రుపాయల అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఎదుట డబుల్ బెడ్ రూం డ్రాలో రాని వారు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల జీవితలలో చెలగాటం ఆడుతుందని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇస్తానన్న హామిని అమలు చేయడం లేదని అన్నారు.పది సంవత్సరాల నుండి ఇల్లు ఇవ్వకపోతే ఇంకెప్పుడు ఇస్తారని అన్నారు. పేదవాడు ఇంటికోరకు ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాలని అన్నారు. డ్రాలో రానివారికి స్థలంతో పాటు మూడు లక్షల రుపాయలు అందించకపోతే ఆందోళన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగమంటి ఎల్లారెడ్డి, సూరం పద్మ,సదానందం, రాజశేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జిత సెలవులు మంజూరు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



వేసవి సెలవుల్లో ఓపెన్ స్కూల్ (టిఓఎస్ఎస్) పదో తరగతి (ఎస్ఎస్‌సి) వార్షిక పరీక్షల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు అర్జిత సెలవులు (ఈఎల్స్) మంజూరు చేయాలని టీఎస్ యూటిఎఫ్ నాయకులు డీఈఓ అశోక్‌ను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారికి అర్జిత సెలవులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దసరా సెలవుల్లో నిర్వహించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లల (సీడబ్ల్యూఎస్ఎన్) సమ్మిళిత విద్య ట్రైనింగ్ కార్యక్రమానికి సంబంధించి శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం సెలవులు కోల్పోయినట్లుగా భావించి సీసీఎల్ మంజూరు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అదే విధంగా ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రెగ్యులరైజేషన్‌కి సంబంధించి ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని డీఈఓ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వీటికి సానుకూలంగా స్పందించిన డీఈఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్యశాంతి కుమారి, తంగడిపెల్లి రమేష్, తులసిరాం, జాదవ్, సుభాష్, ప్రశాంత్, హరీష్, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాదన్ ముఖర్జీ బలిదాన్ దినత్సోవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజభింకర్ చందు, చెన్నమనేని కమలాకర్, భాస్కర్,శ్రీహరి, రాహుల్, సదానందం,మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన ఆలింకో ఉపకరణాలు

నిర్మల్, ప్రభాతవార్త :



దివ్యాంగ విద్యార్థులకు గత సంవత్సరం నిర్వహించిన దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాల గుర్తింపు శిబిరంలో గుర్తించబడిన అవసరమైన ఉపకరణాలు శుక్రవారం రోజు జిల్లా కేంద్రానికి చేరాయని జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం నవంబర్ 11వ తేదిన ఎన్టీఆర్ స్టేడియంలో దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఆలింకో వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో హాజరైన 305 మంది విద్యార్థులలో 285 మంది విద్యార్థులకు వివిధ రకాలైన దాదాపు 410 ఉపకరణాలు అవసరమని గుర్తించడం జరిగింది. దానిలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ నుంచి వివిధ రకాలైన 356 ఉపకరణాలు జిల్లాకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. మిగతా ఉపకరణాలు కూడా త్వరలో జిల్లాకు చేరుకునే అవకాశం ఉందని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ఉపకరణాలను ఎన్టీ ఆర్ మినీ స్టేడియంలో భద్రపర్చడం జరిగిందని, అన్ని ఉపకరణాలు జిల్లాకు చేరిన తర్వాత అవసరమైన దివ్యాంగ విద్యార్థులకు ఇదివరకే గుర్తించిన విధంగా అవసరమైన ఉపకరణాలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్ ప్రవీణ్ కుమార్, ఐఆర్పీలు నాగరాజు, రాకేష్, రవి, విఠల్‌లు పాల్గొన్నారు.

## రాజన్న భక్తుడికి ఫిట్స్

### - అందుబాటులో లేని బస్తీ దావాఖాన

వేములవాడ టౌన్, జూన్ 23, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. కింద పడిపోవడంతో తలకు బలమైన గాయం కావడంతో వెంటనే భక్తున్ని ఆలయ అంబులెన్స్‌లో బందువులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. రాజన్న ఆలయ సమీపంలో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానలో వైద్య సేవలు దొరకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :





జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఈనెల 26న మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించవలసిన కార్యక్ర మాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూల దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 26వ తేదీన జిల్లాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతీ పాఠశాల, కళాశాలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, జిల్లా కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, మారు మూల గ్రామాలలో విద్యార్తులు పోగాకు ఉత్పత్తులకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 26న నిర్వహించే ర్యాలీ, అవగాహన కార్యక్ర మాలలో జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, మండల స్థాయిలో ఆయా మండలాల అధికారులు పాల్గొన్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి మణెమ్మ, జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్సి కార్పొరేషన్ అధికారి, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఒలంపిక్ డే

మంచిర్యాల, ప్రభాతవార్త

ఒలింపిక్ డే రన్ పురస్కరించుకొని స్థానిక ఐటి చౌరస్తా నుండి డివైఎస్‌వో గ్రౌండ్ వరకు ఒలంపిక్ రన్ నిర్వహించారు. రన్‌కి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్ హాజరై ప్రతి ఒక విద్యార్థి ఒలంపిక్ పథకం సాధించే విధంగా దృఢ సంకల్పంతో ముందకు సాగాలి అన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ జిల్లా యువత, క్రీడల అధికారి బొబ్బిలి శ్రీకాంత్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామ్‌చందర్, జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రమోహన్ గౌడ్, హ్యాండ్ బాల్ సెక్రటరీ రమేష్, మారయ్య, యాకుబ్, రామయ్య, పెంచాల శ్రీధర్, మీనా రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఓం కుమార్, ఎయిమ్స్ హస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్, 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాజ్యోతిని ముఖేష్ గౌడ్, ఒలంపిక్ రన్ శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన ట్రస్మా బృందం

**-పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయించవచ్చని 2015లోనే కోర్టు తీర్పు ఇచ్చింది**

**-ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త




జిల్లాలోనే ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై ప్రైవేట్ పాఠశాల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, వివిధ మండలాల ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు అమ్ముతు న్నారని జిల్లాలోని కొంతమంది విద్యార్థి సంఘ నాయకులు కొన్ని పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని, అధికారులు పాఠశాల యాజమాన్యాలకు ఫోన్ చేసి పుస్తకాలు అమ్మితే పాఠశాల సీజ్ చేస్తామని అంటున్నారని వారు తెలిపారు. కేవలం తల్లిదండ్రుల సౌకర్యార్థం మాత్రమై పుస్తకాలని మేము పాఠశాలలో విక్రయించడం జరుగుతుందని, దీనిలో ఎటువంటి లాభాపేక్ష లేదని వారు తెలిపారు. ఆ పుస్తకాలను కూడా ఎంఆర్‌పి ధరలకు మాత్రమే అమ్మడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో పుస్తకాలు అమ్ముకోవచ్చని, ఎంఆర్‌పి ధరల ప్రకారమే అమ్మాలని, విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయరాదని హైకోర్టు తీర్పు 2015లో వెలువడిందని, దీనికి సంబంధించిన కోర్టు ఆర్డర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర సిద్దయ్య, కస్తూరి పద్మ చరణ్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, వివిధ మండలాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులపై దాడి హేయమైన చర్య

**- ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి జిఎస్‌ఆర్ చానెల్ ప్రతినిధిపై దాడిని ఖండించిన పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఒక ఉన్నతమైన ఎమ్మెల్సీ స్థానంలో ఉండి మీడియా ప్రతినిధిపైన దాడిచేసిన కౌశిక్‌రెడ్డి బీసీ వర్గాలను, ముదిరాజ్ సోదరులను కించపర్చేలా తిట్టడం, కొట్టడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భగా పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ మీడియా ప్రతినిధితో వచ్చిన మహిళను కూడా తిట్టడం తన అహం కారానికి నిదర్శన మన్నారు. ఇలాంటి చర్యలు భవిష్య త్తులో మళ్లీ జరుగకుండా ఉండా లంటే కౌశిక్‌రెడ్డిని వెంటనే అరెస్ట్‌చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ పదవి నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని, ఇలాంటి రౌడీలను, సంస్కారం లేని హీనులను చట్టసభలకు పంపిన కేసీఆర్ సమాజానికి ఎలాంటి సమాధానం చెబుతాడో చూడాలని అన్నారు. కేసీఆర్‌కు బీసీల పట్ల, ముదిరాజ్, మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్‌తో ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగ నిరతిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రారంభించగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న కార్యక్రమంలో పాల్గొన్నారు పురపాలక,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరుల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర పథకాలకు శ్రీకారం చుడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి పాటు పడుతోందని పేర్కొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళురల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతమాత కన్న గొప్ప జాతీయ వాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. జనసంఘ్ వ్యవస్థాపకుడిగా కాశ్మీర్‌లో అమలవుతున్న ఆర్టికల్ 370 రద్దు కోసం అవిశ్రాంతంగా పోరాటాలు చేశారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం భాజపా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, పట్టణ భాజపా అద్యక్షుడు సిందం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు, బాల్క శ్యామ్, నాయకులు చేరాల శ్రీనివాస్, చిప్పకుర్తి శ్రీనివాస్, రమేష్, రాజేందర్, అనిల్, ప్రశాంత్, నికోడె అరుణ్, సదానందం, బాపురావు, తిరుపతి, మాజిత్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరికి తెప్పోత్సవం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామ గోదావరి తీరప్రాంతంలో శుక్రవారం తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సత్యగంగ పున్నమి రెండవ శుక్రవారం రోజు భక్తులు అధిక సంఖ్యలో గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి వివిధ రకాలైన పిండి వంటలతో నైవేద్యాన్ని వండి, ఎండు గడ్డితో చేసిన తెప్పపైన అన్ని రకాల వస్తువులను ఉంచి దీప దూప నైవేద్యాంతో గోదావరిలో వదిలారు. గోదావరి స్నానఘాట్ వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కలంగా పంటలు పండాలని వేడుకున్నారు. విత్తనాలు విత్తకముందు సాంప్రదాయంగా గంగాదేవికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ తెప్పోత్సవం పురస్కరించుకుని వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. నదీ తీరాన భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో సందడి నెలకొంది.